క్లుప్తంగా

వాసవి అమ్మవారి ఆలయ అభివృద్ధికి చర్యలు



కారెంపూడి: కారెంపూడి మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు పిడుగురాళ్లలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని బుధవారం సందర్శించారు. కారెంపూడి ఆలయాన్ని ఇంకా ఏ విధంగా అభివృద్ధి పరచవచ్చనే విషయమై వారు పలు దేవాలయాలను పరిశీలించే క్రమంలో పిడుగురాళ్ల అమ్మవారి ఆలయాన్ని పరిశీలించారు. కారెంపూడి అమ్మవారి ఆలయంలో అమ్మ వారికి వెండి ఉయ్యాల, అలాగే బంగారు, వెండి బల్లుల ఏర్పాటు విషయం, అలాగే ఆలయాన్ని మరింత శోభాయమానంగా ఎలా తీర్చిదిద్దాలనే విషయమై ఆలోచన చేస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

రేపు శివ ముక్కోటి ప్రత్యేక పూజలు

మాచర్ల : పట్టణంలోని పాత మాచర్లలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత నగరేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 6వ తేదీన శుక్రవారం శివ ముక్కోటి సందర్భంగా స్వామివారికి విశేషంగా ఉదయం 5 గంటల నుంచి మహాన్యాస పూర్వకంగా ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు దేవాలయ అర్చకులు వేంపాటి వంశీకృష్ణశర్మ తెలిపారు. బుధవారం ఆయన దేవాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 5 గంటల నుండి విశేషంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నాభిషేకం జరపడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు భక్తులంతా తరలిరావాలని ఆయన కోరారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు



దుర్గి: మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో మహిళలకు రక్షణ గురించి తీసుకుంటున్న చర్యల గురించి స్థానిక శివాలయం సెంటర్‌లో గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమానికి గ్రామస్తులనుద్దేశించి ఎస్‌ఐ వెంకట రమణ మాట్లాడుతూ మహిళలను మద్యం సేవించి కొట్టడం, తిట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులను, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను ఉపేక్షించనని హెచ్చరించారు. ముఖ్యంగా శాంతిభద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామంలో గుట్కాలు, మద్యం, పేకాట వంటి చర్యలకు పాల్పడితే వారికి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఎటువంటి రికమండేషన్లను తీసుకురావద్దని కోరారు. లోన్ యాప్ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, మోసపోవద్దని తెలిపారు. గ్రామస్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎఎస్‌ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ ప్రభుదాసు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ



పిడుగురాళ్లరూరల్: మండలంలోని తుమ్మలచెరువు పంచాయతీ అంజనీపురం గ్రామానికి చెందిన భీమారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉంటూ గుంటూరు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. పింఛన్ పంపిణీ చేయాలనే లక్ష్యంతో వలంటీర్ కె. అర్జున్‌రెడ్డి తన సొంత ఖర్చులతో గుంటూరు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న భీమారెడ్డికి పింఛన్ పంపిణీ చేయడంతోకాకుండా పండ్లును అందించాడు. దీంత హాస్పటల్ యాజమాన్యం, అక్కడ పని చేసే సిబ్బంది సీఎం జగన్మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ ద్వారా హాస్పటల్‌లో ఉన్న వ్యక్తులకు సైతం పింఛన్ అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

వలంటీర్ సేవాగుణం

కారెంపూడి: మండలంలోని వేపకంపల్లి గ్రామ వలంటీర్‌గా ప్రభుత్వ సేవలందిస్తున్న పొట్లూరి శ్రావణి తన సేవా ధర్మాన్ని చాటుకుంది. తన ఏరియా పరిధిలో పింఛన్లు పంపిణీ చేస్తుండగా కట్టా రమాదేవి అనే వృద్ధురాలు అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న విషయం తెలుసుకుని వలంటీర్ శ్రావణి గుంటూరు వెళ్లి ఆమెకు బుధవారం పింఛన్‌ను అందించింది. దీంతో వృద్ధురాలు రమాదేవి తను పింఛను తీసుకోలేదని బెంగ పడుతుండగా వలంటీర్ వచ్చి పింఛన్ అందించడం చాలా సంతోషంగా ఉందని శ్రావణి చల్లగా ఉండాలని ఆమె దీవించి పంపింది.

అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పింఛన్ వారోత్సవాల సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: గత టీడీపీ ప్రభుత్వం మాదిరిగా కులాలు, మతాలు, పార్టీలనే వివక్ష చూపకుండా ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

పింఛన్ ఉత్సవాల్లో భాగంగా బట్టువారిపల్లె, ఇనుపరాజుపల్లె, గాదెవారిపల్లె, చినకొదమగుండ్ల, గ్రామాలకు నూతనంగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ కానుకలను పెదకొదమగుండ్ల గ్రామంలో ప్రభుత్వ విప్ పీఆర్కే బుధవారం పంపిణీ చేశారు. తమకు ఎలాంటి శ్రమ ఇబ్బందులు లేకుండా పింఛన్లు మంజూరు చేసినందుకు పింఛన్‌దారులు ప్రభుత్వ విప్ పీఆర్కేకు ధన్యవాదాలు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం, ఇళ్ల స్థలాలకోసం లంచాలిచ్చి కూడా కాళ్లు అరిగేలా తిరగాల్సివచ్చిందని, అప్పుడు రాని పింఛన్లు ఇప్పుడు పింఛన్ కావాలని అడిగిన కొద్ది రోజుల్లోనే వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ పీఆర్కేను ఘనంగా సన్మానించారు. మండలానికి కొత్తగా 370 పింఛన్లు మంజూరు కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికి పారదర్శకంగా పింఛన్లను అందిస్తోందన్నారు. కులాలు, మతాలు, పార్టీలనే వివక్షతలకు తావులేకుండా అందరికి పింఛన్లతో పాటు ఇతర సంక్షేమ పథకాలను ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తోందని గర్వంగా చెప్పగలుగుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అడ్రస్ గల్లంతు అవ్వడం ఖాయమని తెలిసే విషప్రచారాలు, డ్రామాలు కొనసాగుతున్నాయని ఇలాంటి వాటిని ప్రజలు విశ్వసించరన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావడం ఖాయమని ప్రభుత్వ విప్ పీఆర్కే ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, సీఐ జయకుమార్, ఎస్‌ఐ రామాంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చినగార్లపాడు సర్పంచ్ బద్దూరి శ్రీనివాసరెడ్డి, మేకపోతు శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, యర్రంరెడ్డి వీరారెడ్డి, దిబ్బ మడుగు వెంకటరమణవీరయ్య, ఏరువ రమేష్, తగరం బుజ్జెమ్మాయి, మాజీ సర్పంచ్‌లు మందాళ్ల అంజిరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, మండల మహిళా కన్వీనర్ మేకపోతుల వెంకటరమణ, పార్టీ నాయకులు అల్లు వెంకటేశ్వర రెడ్డి (యూత్),చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, ఉన్నంగిరి, రామదేని అంజయ్య, కొమెర పిచ్చెయ్య, వేముల లింగయ్య, కొమ్ము చంద్రశేఖర్, పున్నయ్య, జొన్నలగడ్డ శ్రీను పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

గురజాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైఎస్ చైర్‌పర్సన్‌లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్‌లు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో సచివాలయంలో నూతనంగా మంజూరు జరిగిన పింఛన్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలనలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్‌లు పెంపుదల చేసిన నాయకుడు సీఎం వైఎస్ జగన్ అన్నారు. రెండు సచివాలయ పరిధిలో మొత్తం 45 మందికి నూతనంగా పింఛన్‌లు వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో వైఎస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, నాయకుడు కావూరి అంజిబాబుల ఆధ్వర్యంలో నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఇందుకూరి సుబ్బారెడ్డి, యెనుముల దివ్యవాణి సైదారెడ్డి, మాజీ జడ్పీటీసీ బి ఇష్టకామిరెడ్డి, కమిషనర్ బి మోహన్ శ్రీనివాస్, గువ్వల చిన వీరారెడ్డి, టి కోటిరెడ్డి, చవ్వా శౌరెడ్డి, యెనుముల కరుణాకర్‌రెడ్డి, పంచాయతి సెక్రటరీ అనూష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న కోలగుట్ల సర్పంచ్ మద్దికర శ్రీనివాస్‌రెడ్డి

మనసున్న మారాజు సీఎం జగన్

రెంటాల(రెంటచింతల): మనసున్న మారాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు నవులూరి భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రెంటాల గ్రామ సచివాలయంలో ఆయన సర్పంచ్ కె.భాగ్యమ్మతో కలిసి నూతనంగా మంజూరైన 15 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందచేసి మాట్లాడారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.250 చొప్పున పింఛన్ పెంచుతూ ప్రస్తుతం రూ. 2,750 ఇస్తుండడంతో లబ్ధిదారుల ఇంట సంతోషాలు వెల్లివిరుస్తున్నాయన్నారు. సీఎం జగన్ సుపరిపాలనలో దళారులు లేకుండా..కాలయాపన చేయకుండా..కుల, మత, రాజకీయ, ప్రాంతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నెల 1వ తేదీన పింఛన్ అందించడమే ధ్యేయంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాలి లక్ష్మారెడ్డి, కార్యదర్శి సురేష్, సోషల్ వెల్ఫేర్ శ్రీను, పార్టీ నాయకులు నవులూరి కోటిరెడ్డి పాల్గొన్నారు.

పేద ప్రజల ఆశాజ్యోతి సీఎం వైఎస్ జగన్

దుర్గి: పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని తూ.చా అమలు పరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పేదల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారని కోలగుట్ల సర్పంచ్ మద్దికర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలందరకు నవరత్నాల పథకాలు అమలుపరుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. గ్రామ సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన 19 మంది లబ్ధిదారులకు పెన్షన్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నక్క ఆదినారాయణ, ఉప సర్పంచ్ మమ్ము శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చిలుకూరి అప్పిరెడ్డి, మద్దికర వెంకటరెడ్డి, సచివాలయం కన్వినర్ పొన్నూరి శివ, సెక్రెటరీ శివశంకర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో...

పిడుగురాళ్ల: సంక్షేమ పథకాలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందు వరసలో ఉన్నారని మున్సిపల్ 29 కౌన్సిలర్ షేక్ సైదావలి, 31 కౌన్సిలర్ ఎస్‌కే సైదావలి అన్నారు. పట్టణంలోని శివాలయం సెంటర్‌లోని 16వ సచివాలయంలో నూతనంగా మంజూరు అయిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా 29వ వార్డు కౌన్సిలర్, 31వ వార్డు కౌన్సిలర్‌లు హాజరయ్యారు. నూతనంగా మంజూరు అయిన పింఛన్ రూ. 2750 నగదును పింఛన్ దారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు టెన్షన్‌గా రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ అందించటమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందించిన హామీ ప్రకారం ప్రతి ఏడాది రూ. 250ల చొప్పున పెంచుతూ నేడు రూ. 2750ల పెన్షన్‌ను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ పిచ్చయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ జిలానీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్లు అందచేస్తున్న సర్పంచ్ కె.భాగ్యమ్మ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు



నూతనంగా మంజూరైన పింఛన్ అందజేస్తున్న కౌన్సిలర్లు



11వ వార్డులో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేస్తున్న నేతలు

అర్హులందరికి పథకాలు

దాచేపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని కౌన్సిలర్ నాగుబండి గురువులు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పింఛన్ నగదు తీసుకున్న లబ్ధిదారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలు, కులాలతో సంబంధం లేకుండా అర్హతే ఆధారంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేస్తోందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కొలా జంపాలరెడ్డి, షేక్ సైదా, ధర్మవరపు కొండలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల : రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సంక్షేమ పథకాలు పొందుతూ లబ్ధి చేకూరుతుండడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జేజేలు పలుకుతున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు యడవు సూరి, ఆరుముళ్ల కాటయ్యలు పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరిని సాదరంగా ఆహ్వానిస్తూ వారికి పార్టీ కండువాలు కప్పిన పిఆర్కే, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో శిరిగిరిపాడుకు చెందిన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

100 శాతం ఆధార్ అనుసంధానం చేయాలి

ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం



00మాట్లాడుతున్న ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులకు వెళ్తున్న ఉపాధి కూలీలకు చెందిన జాబ్‌కార్డులకు వారి ఆధార్ నంబర్‌తో అనుసంధానం (లింక్) ఆ నెల 10వ తేదీ నాటికి 100 శాతం చేయాలని ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం కోరారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని 11 గ్రామాల్లో మొత్తం 14,526 మంది జాబ్‌కార్డు కలిగి ఉన్నారని వారిలో ఇప్పటి వరకు కేవలం 6,848 మందికి మాత్రమే అనుసంధానం చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు పనులు జరిగేలా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామాల నుంచి వలసలను నివారించేందుకు అమలు చేస్తున్న ఈ పథకంలో యంత్రాలకు తావులేకుండా కేవలం కూలీలకు పని కల్పించడంలో భాగంగా కూలీల జాబ్‌కార్డుకు వారి ఆధార్ నంబర్‌ను లింక్ చేస్తున్నట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్నఆధార్ నంబర్‌తో అనుసంధాన ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రామచంద్రరావు, ఏపీఓ జయచంద్ర, కార్యదర్శులు అనంతకోటేశ్వరరావు, వెంకయ్య, సురేష్ పాల్గొన్నారు.

ప్రపంచ అంధుల దినోత్సవం



అంధులకు నూతన దుస్తులు పంపిణీ చేస్తున్న రూరల్ సీఐ షమీముల్లా

మాచర్ల : లూయి బ్రెయిలీ జన్మదినం, ప్రపంచ అంధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. స్థానిక పెన్షనర్స్ భవనంలో జరిపిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల రూరల్ సీఐ షమీముల్లా మాట్లాడుతూ అంధులమని అధైర్యపడకుండా పట్టుదలతో ముందుకెళ్లాలన్నారు. లూయి బ్రెయిలీ ప్రపంచ అంధులకు స్ఫూర్తి దాయకమని ఆయన చెప్పారు. భారత అంధుల క్రికెట్ కెప్టెన్ అజయ్ కుమార్‌రెడ్డి మాచర్ల ప్రాంతానికి తన ప్రతిభ ద్వారా ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా 50 మంది అంధులకు రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడం నాగేశ్వరరావు, ప్రతిభ, వికాస్ కాలేజీల డైరెక్టర్ పి.నాగూర్‌వలి మాస్టార్, గోలి శ్రీనివాసరావు, షేక్ పాషావలిల ఆధ్వర్యంలో పలువురికి నూతన దుస్తులు పంపిణీ చేశారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పిడుగురాళ్ల: పట్టణంలోని అంజిరెడ్డి హాస్పటల్ మెదడు, వెన్ను ముక సర్జరీలు, ఫిట్స్, పక్షవాతము, నరాల బలహీనత, మెడనొప్పిప, తిమ్మిర్లు, నరాల నొప్పులు వంటి వ్యాధులకు ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వైద్య నిపుణులు న్యూరో సర్జన్ డాక్టర్ విద్యాసాగర్ విచ్చేసి రోగులను పరీక్షించారు. డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాస్పటల్‌లో ప్రతి బుధవారం న్యూరాలజీ, న్యూరో సర్జరీ విభాగంలో డాక్టర్ విద్యాసాగర్ చే ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, ప్రతి శుక్రవారం కార్డియాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ కోట శబరిగిరిష్ చే ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వైఎస్సార్ సీపీతోనే సామాజిక న్యాయం

ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సన్మానిస్తున్న శాలివాహన సంఘం నాయకులు

పిడుగురాళ్ల: శాలివాహనలకు(కుమ్మర్ల)కు న్యాయం చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. శాలివాహన(కుమ్మర్ల) సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన శాలివాహన చక్రవర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సంఘ నాయకులు ఎమ్మెల్సీ కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీసీలకు మరిన్ని పదవులు సీఎం జగన్మోహన్‌రెడ్డి మాత్రమే కేటాయించగలడని, మరీ ఏ ప్రభుత్వం కేటాయించలేదని ఆయన తెలియజేశారు. బీసీలకు వెన్ను దండుగా నలిచి వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న పార్టీ ఎదైనా ఉంది అంటే అది ఒక్క వైఎస్సార్ సీపీనేనని ఆయన తెలియజేశారు. రాబోయే రోజుల్లో శాలివాహనలు మరింతగా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేలా వైఎస్సార్ సీపీ చూస్తోందని, దానికి తాను కట్టుబడి ఉంటానని ఆయన తెలియజేశారు. అనంతరం శాలివాహన సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని పుష్పగుచ్ఛం, శాలువాతో శాలివాహన సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్-1 మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

- సూచించిన వినుకొండ మునిసిపల్ సభ్యులు
- నూతన బడ్జెట్ అంచనాలకు కౌన్సిల్ ఆమోదం



బడ్జెట్‌ను ఆమోదిస్తున్న కౌన్సిల్ సభ్యులు

వినుకొండ(నూజెండ్ల): స్థానిక పట్టణ పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. చైర్మన్ డాక్టరు దస్తగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2023-24 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వినుకొండ మున్సిపాల్టీ ఆదాయం రూ.1069.89 లక్షలు వచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు కౌన్సిల్ సభ్యులకు తెలియజేశారు. పట్టణ పరిసర గ్రామాలను మున్సిపాలిటీలో చేర్చి గ్రేడ్-1 మున్సిపాలిటీగా రూపొందించినట్లయితే ఆదాయం పెరుగుతుందని పలువురు సభ్యులు సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ రానున్న రోజుల్లో కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు గ్రేడ్-1 మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు తెల్లాకుల రాజేష్ ఖన్నా, బేతం గాబ్రియేలు కమిషనర్ బి.శ్రీనివాసులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సన్మానం అందుకున్న మహిళ ఉపాధ్యాయులు

దాచేపల్లి : నారాయణపురంలోని యూటీఎఫ్ కార్యాలయంలో మహిళ ఉపాధ్యాయులను మంగళవారం రాత్రి సన్మానించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు, మండలశాఖ అధ్యక్షుడు సుదర్శన్, కార్యదర్శి తగరం ఆనంద్, గౌరవ అధ్యక్షుడు పి. సత్యనందరావు, నాయకులు షేక్ మస్తాన్‌వలి, గుండా శ్రీనివాసరావు, మహిళ ఉపాధ్యాయులు రత్నకుమారి, జీవిత, స్వరూప, యామిని దేవి, వెంకటరమణ, నిర్మల, బేబి, సుబ్బలక్ష్మీ పాల్గొన్నారు.

వర్సిటీ ఖోఖో జట్టుకు కృష్ణవేణి విద్యార్థులు

నరసరావుపేట ఈస్ట్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల ఖోఖో జట్టుకు కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, వ్యాయామ అధ్యాపకుడు ఈదర ఆదిబాబు బుధవారం తెలిపారు. వర్సిటీలో ఈనెల 2, 3 తేదీలలో నిర్వహించిన వర్సిటీ జట్టు ఎంపిక పోటీలలో తమ విద్యార్థులు సి.హెచ్.హేమంత్, ఏ.అశోక్‌లు ప్రతిభ కనపరచి జట్టులో స్థానం సాధించారని వివరించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీలలో ఏఎన్‌యూకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలి

చిలకలూరిపేట: ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలని ఆర్యవైశ్య విద్యానిధి సంఘం కన్వీనర్ పొట్టి శ్రీరాములు చెప్పారు. ఆర్యవైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కల్యాణమండపంలో విద్యార్థిని పి.దీప్తికి రూ. 17 వేలు ఉపకార వేతనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం కారణంగా ప్రతిభ గల విద్యార్థులు చదువులకు దూరం కాకుండా ఆర్యవైశ్య విద్యానిధి సంఘం గత 16 సంవత్సరాలుగా ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్నదని వెల్లడించారు. కార్యక్రమంలో విద్యానిధి కార్యదర్శి మాజేటి నరేంద్ర, సభ్యులు పొట్టి బదిరి, కేవీఎస్ కృష్ణుడు పాల్గొన్నారు.